క్లుప్తంగా

విద్యార్థుల ప్రతిభ



మెడల్స్ సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, మాస్టర్లు

షాద్‌నగర్: పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో మాస్టర్ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలు నిర్వహించారు. కుంగ్‌ఫూలో వివిధ విభాగాల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు పుర్హాన్, జునైనా, అజ్మ, అప్సర ప్రతిబ కనబరిచి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మహ్మద్ రిజ్వాన్ విద్యార్థులకు మెడల్స్, ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాస్టర్ అహ్మద్‌ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలుష్యం నుంచి పంటలను కాపాడండి

కొందుర్గు: కాలుష్యం బారి నుంచి తమ పంటలను కాపాడాలని కొందుర్గు రైతులు బుధవారం డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామ శివారులోని శ్యామ్ గోదావరి స్మెల్టర్స్ బ్యాటరీ కంపెనీ నుంచి వెలువడుతున్న పొగతో తమ పంటలు దెబ్బతింటున్నాయని వాపోయారు. పచ్చని పంట పొలాలు కాలుష్యంతో ఎర్రగా మారుతున్నాయని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు విచారణచేసి కాలుష్యం నుంచి తమ పంటలను కాపాడాలని కోరారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

కేశంపేట: కొందుర్గు మండలానికి బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ మహ్మద్ అజాం అలీని జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాల ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆయనకు పూలమాలలు, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, నాయకులు తాండ్ర శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామి అందరికీ ఆదర్శం

భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షుడు నాగని రామకృష్ణ



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

షాబాద్: పెరియార్ రామస్వామిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షుడు నాగని రామకృష్ణ(ఆర్కే) అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగర్‌గూడ చౌరస్తాలో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు డీజీ సారన్నా, మల్లేశ్, మహేశ్, ప్రవీణ్, వెంకటేశ్, జంగయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకొని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అయ్యప్పకాలనీలోని నవోదయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. మళయాళస్వామి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని కిషన్‌నగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ పాల్గొన్నారు.



చేవెళ్ల: పీఏసీఎస్ కార్యాలయం వద్ద..



షాద్‌నగర్‌రూరల్: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, అధికారులు

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం జెండాకు వందనం సమర్పించారు. ముందుగా భారతమాత, మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరవీరులను స్మరించుకున్నారు.



చేవెళ్ల: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, సిబ్బంది



షాబాద్: ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



కేశంపేట: జెండాకు వందనం సమర్పిస్తున్న అధికారులు, నాయకులు



కొందుర్గు: జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు, సిబ్బంది



శంకర్‌పల్లి: మున్సిపల్ కార్యాలయం వద్ద..



కొత్తూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



నందిగామ: తహసీల్దారు కార్యాలయం వద్ద..

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



మొయినాబాద్: మొక్క నాటుతున్న చిలుకూరు బాలాజీ అర్చకుడు రంగరాజన్, నాయకులు



షాద్‌నగర్: విశ్వకర్మ భగవానుడి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు

షాద్‌నగర్: శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను బుధవారం షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి ఫరూఖ్‌నగర్‌లోని విశ్వకర్మ దేవాలయం వరకు విశ్వకర్మ భగవానుడి చిత్రపటంతో ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో విశ్వకర్మ యజ్ఞం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

మొయినాబాద్: విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీలో గల వీర బ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకుడు రంగరాజన్ పూజల్లో పాల్గొని విశ్వకర్మలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జమ్మి, రావి మొక్కలను నాటారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, విశ్వకర్మ సంఘం నాయకులు నర్సింహాచారి, రవీందర్‌చారి, భాస్కరాచారి, కృష్ణమాచారి, శ్రీనివాస్‌చారి, యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేయాలి

షాబాద్: విశ్వకర్మల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు గోవింద్ రమేశ్‌చారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతిని సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మహంకాళీ దేవాలయ ఆవరణలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం గొప్పది



షాద్‌నగర్‌రూరల్: అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు, వారి బంధువులకు శ్రీబాలాజీ కృప ట్రస్టు నిర్వాహకులు సుధీర్ ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రికి నిరుపేద కుటుంబాలకు చెందినవారే ఎక్కువగా వస్తారని, అలాంటి వారి ఆకలిని తీర్చేందుకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. అందుకు బాలాజీ కృప ట్రస్టు నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్‌బాబర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, తహసీల్దారు నాగయ్య, మున్సిపల్ కమీషనర్ సునీత, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలం

మండల వైద్యాధికారి అన్నపూర్ణ



వైద్య శిబిరంలో మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మొయినాబాద్: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబాలు బలంగా ఉంటాయని మండల వైద్యాధికారి అన్నపూర్ణ అన్నారు. మున్సిపాలిటీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ఆరోగ్య మహిళా–శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యంపై ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు విడతల వారీగా పల్లె దవఖానాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాల్లో మహిళలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తామని స్పష్టం చేశారు. నేత్ర పరీక్షలు, రక్తపోటు, చక్కెర, దంత పరీక్షలు, కేన్సర్, రక్తహీనత, టీబీ వంటి తదితర పరీక్షలు చేస్తామన్నారు. పీహెచ్‌సీలో నిర్వహించిన వైద్య శిబిరానికి వనస్థలిపురం ఏరియా ఆస్పత్రి నుంచి గైనకాలజిస్ట్ డాక్టర్ రేష్మ హాజరై మహిళలకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకట్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మెగా హెల్త్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్ మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైద్యాధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించి రోగులకు సరైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఇలాంటి మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, తహసీల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ మధు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఎంపీహెచ్‌ఓ శ్రవణ్‌కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి: రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్, నాయకులు

రక్తదానం.. మహాదానం

రక్తదానం.. మహాదానం అని పలువురు వక్తలు అన్నారు. ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలను రాష్ట్ర నాయకులు విచ్చేసి ప్రారంభించారు. అదేవిధంగా ఆలయాల్లో ప్రధాని ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ పూజలు చేశారు. నిరుపేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: శిబిరంలో పాల్గొన్న నాయకులు



శంకర్‌పల్లి: పట్టణంలో..



షాబాద్: శిబిరంలో పాల్గొన్న నాయకులు



కొత్తూరు: రక్తదానం చేస్తున్న నాయకులు

బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి

బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

షాబాద్: బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొబ్బిలి గామలో బీసీసేన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం బీసీసేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా సిద్ధపురం శేఖర్, ఉపాధ్యక్షుడిగా బంటు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పరివేద బాల్‌రాజ్, యువజన అధ్యక్షుడిగా వడ్ల కిరణ్‌చారి, ఉపాధ్యక్షుడిగా చాకలి వినోద్‌కుమార్‌ను నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే గ్రామస్థాయి నుంచే ఏకతాటిపైకి రావాలన్నారు. ప్రపంచ జనాభాలో బీసీలు అధికంగా ఉన్నప్పటికీ వారు వెనుకబడి ఉన్నారన్నారు. బీసీల హక్కుల సాధనకు నిరంతర పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీసేన మండల అధ్యక్షుడు కమ్మరి దయాకర్‌చారి, ఉపాధ్యక్షుడు మీరంపల్లి బాల్‌రాజ్, మండల యూత్ అధ్యక్షుడు బండ అజయ్‌కుమార్, కార్యదర్శి బండ శివకుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

ఐక్యతతోనే హక్కులు సాధ్యం

కొందుర్గు: బీసీల హక్కుల సాధనకు బీసీలందరూ ఏకమవ్వాలని బీసీ సేన జిల్లేడ్ చౌదరిగూడ మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని గాలిగూడలో బీసీ సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా సంగన్న, వెంకటయ్య, ప్రధాన కార్యదర్శులుగా ఆంజనేయులు, శ్రీనివాసు, కోశాధికారిగా తిరుపతయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు వారికి నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేక వెంకటేశ్, శ్రీకాంత్, దామోదర్, రావేందర్, పుర్ర రాజు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్

చేవెళ్ల: మండలంలోని రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ సూచించారు. మండలంలోని కుమ్మెర, చేవెళ్ల గ్రామాల్లో పంటల నమోదులో భాగంగా బుధవారం రైతుల పంట పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి, పంటల్లో చీడపీడల నివారణకు తగిన సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు తప్పనిసరిగా పంట యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. పంటల సాగు వివరాలను నమోదు చేసుకున్నట్లయితే, నష్టం జరిగినప్పుడు పరిహారం అందించేందుకు వీలుంటుందన్నారు. పంట దిగుబడులు మార్కెట్‌లో అమ్ముకునే సమయంలో పంట నమోదు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు బాలకోటేశ్వర్‌రావు, మౌనిక, రైతులు ఉన్నారు.

విధుల్లో చేరిన కొత్త జీపీఓలు

చేవెళ్ల: రెవెన్యూ శాఖలో వీఆర్‌ఓల స్థానంలో ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తామని చెప్పిన జీపీఓలు(గ్రామ పాలన అధికారులు) మండలాలకు వచ్చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత వీఆర్‌ఓలనే పిలిచి వారికి పరీక్షలు, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసి జీపీఓలుగా మండలాలకు కేటాయించారు. వీరందరూ ఆయా మండలాల్లో బుధవారం విధుల్లో చేరారు. చేవెళ్ల డివిజన్‌కు సంబంధించి చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాలకు కలిపి మొత్తం 58 క్లస్టర్లు కాగా.. ప్రస్తుతం 55 మంది జీపీఓలను కేటాయించారు. మరో ముగ్గురు రావాల్సి ఉంది. మరో మూడింటిలో శంకర్‌పల్లిలో 2, మొయినాబాద్‌లో ఒకటి ఖాళీగా ఉన్నాయి.

కొత్తూరులో ఎనిమిది క్లస్టర్లు..

కొత్తూరు: గతంలో మాదిరిగా గ్రామాల్లో రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో మరింత పారదర్శకత కోసం ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో జీపీఓ(గ్రామ పాలన అధికారి)లను నియమించింది. ఇందులో భాగంగా కొత్తూరు మండలం, మున్సిపాలిటీలో ఎనిమిది క్లస్టర్లు ఉండగా.. ఎనిమిది మంది జీపీఓలు బుధవారం విధుల్లో చేరారు. వారు గ్రామాల్లో రెవెన్యూ సంబంధిత, ప్రకృతి వైపరీత్యాలు, ఎన్నికల నిర్వహణ, ప్రభుత్వ భూముల గుర్తింపు, పరిరక్షణతో పాటు పలు విధులు నిర్వహించనున్నారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీపీఓలు తహసీల్దార్ రవీందర్‌రెడ్డిని కలిశారు.

శంకర్‌పల్లి మండలంలో 16 క్లస్టర్లు

శంకర్‌పల్లి: మండలంలోని గ్రామాలకు కొత్తగా 15 మంది రెవెన్యూ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు తహసీల్దార్ సురేందర్ స్పష్టం చేశారు. మండలంలో 16 క్లస్టర్లు ఉండగా.. 15 మంది జీపీఓలను కేటాయించారు. కొండకల్ క్లస్టర్ ఖాళీగా ఉంది. వీరందరూ బుధవారం విధుల్లో చేరారు. నూతనంగా ఎంపికైన జీపీఓలు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు.

నందిగామలో 9 క్లస్టర్లు

నందిగామ: నందిగామ మండలానికి కొత్తగా గ్రామపాలన అధికారులు వచ్చారు. మండలంలో 19 గ్రామ పంచాయితీలు ఉండగా 9 క్లస్టర్లుగా విభజించారు. తొమ్మిది క్లస్టర్లకు సంబంధించిన 9 మంది జీపీఓలను కేటాయించారు. వీరందరూ బుధవారం విధుల్లో చేరారు.



చేవెళ్ల: తహసీల్దార్ కృష్ణయ్యను కలిసిన చేవెళ్ల మండల క్లస్టర్ జీపీఓలు



శంకర్‌పల్లి: తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లను సన్మానిస్తున్న జీపీఓలు



కొత్తూరు: తహసీల్దార్ రవీందర్‌రెడ్డితో జీపీఓలు